

# కాలం మరువనివ్వని జ్నాపకాలు



# 1.నేను కాలేజిలో ఉండగా

నిశ్శబ్దంగా ఉదయించే సూర్యుడికి సంగీతాన్ని తోడిచ్చే పక్షుల కిలకిల రాగాల నడుమ,పసిడి రంగు తివాచికి పచ్చటి తోరణాలు కట్టినట్టుండే శేషాచల అడవుల నడి లోయలో, సెలయేళ్ళ చప్పుల్లు చుట్టాలై వర్షపు పండుగకి జారిపడే చోట,సామన్య మనిషి మనుగడకు కాసింత దూరంగా, విధ్యార్థి సంద్రాన్ని పచ్చటి ఒడిలో దాచిన కళాశాలలో,విధ్యార్థినై పదహారేళ్ళ ప్రాయంలో,మనసు దాచిన కోరికలను వయసు బయటపెడదామని చేస్తున్న ప్రయత్నాల నడుమ, ఆకర్షనకు, స్నేహానికి, ప్రేమకు మద్య జరిగిన సంగ్రామంలో,చదువు తుడిచిపెట్టుకు పోకుండా నన్ను నేను రక్షించుకున్నాను అనుకుంటూనే రెండు సంవత్సరాలు, చల్లటి రేకుల గదులలో ఆపై ఒక్క ఏడాది భవంతిలో గడిచిపోయింది.

ఉదయాన్నే లేవడం, అలా కాసేపు చల్లగాలికి నడక, కాస్త వ్యాయామం,స్నానపు గది ఖాళీగా ఉంటే, బక్కెట్లు, చెంబుల కోసం స్నేహితుల గదులన్నీ గాలించి, గాలించి, స్నానం చెయ్యటం, ఆ తర్వాత, మనల్ని లేపి సమధానాలు అడగని సారు క్లాసు ఎప్పుడో కనుక్కుని గుండెకి ధైర్యం చెప్పి, తరగతి గదికెళ్ళి,ఆ తర్వాత క్లాసులు, చదువు, అల్లరి, ముందు లైను అమ్మాయి చిలిపి నవ్వులు, కొంటరి చూపులు, సకుటుంబ సమేత భోజనాలు (అదేనండి మెస్ లో భోజనం; బావా నువ్వు గుడ్డు తినవుగా,నాకిచ్చేయ్, ఒరేయ్ తమ్ముడు వాటర్ తీస్కురామ్మా, అన్నా రా, కుర్చో,ఇలా అందరు స్నేహితులూ తోడబుట్టిన వాల్లమల్లే) ఇక నాకైతే ప్రత్యేకంగా ఏదోటి కొత్తగా ఖచ్చితంగా నువ్వు సాధిస్తావ్ అని చెప్పే గురువులు, తోడుగా ప్రయోగాలు చేసే స్నేహితులు,మాతో కలిసి నేలపై కుర్చుని, మాతో కలిసిపోయే ప్రియమయిన గురువులు,నాకోసం ప్రేమతో నా పేరు తెలియని మాష్టారు హాష్టల్ గదులన్ని వెతుక్కుంటూ రావటం,రాఖీ పండగకి నిండిపాయే

చేయి,అబ్బా! ఆ రోజులన్నీ తలుచుకుంటే కాలమ్మైనా,కనీసం నా జీవితమ్మైనా అక్కడే, తను పరిచయం కాకుండానే ఆగిపోయుంటే బావుండేది అనిపిస్తది.

అప్పుడప్పుడు, వార్తాపత్రికలలో నేను జాతీయ, అంతర్జాతీయ సాంకేతిక సదస్సులలో గెలిచిన విషయాలు ప్రచురించేవారు. అప్పుడు నాకు ప్రేమ, దోమ అన్న ఊసే లేకపోయె, ఎప్పుడూ, స్నేహితులు, చదువులు, ప్రయోగాలు, ఏదైన కొత్తగా చెయ్యటం, స్నేహితులతో కలిసి కళాశాలలో మార్పు కోసం ప్రయత్నించటం, ధర్నాలు, మీటింగులు, ఇలా నా విధ్యార్థి జీవితం చాలా త్రుప్తిగా గడుస్తూ ఉండేది. స్నేహం అన్న పదానికి, అమ్మాయి, అబ్బాయి అన్న తేడా తెలియదు నాకు, కాబట్టి చాలా మంది మంచి స్నేహితులు అమ్మాయిల్లో కూడా ఉండేవారు నాకు, నేను మాట్లాడే తీరు, ప్రసంగించే తీరు నచ్చి, నన్ను చాలామంది, జూనియర్లు, సీనియర్లు కూడా అభిమానించే వారు. తిట్టుకునే వాళ్లు కూడా ఉండే వారు లేండి కానీ, చాలా తక్కువ మంది. వాల్లలో కూడా కొందరు నాతో మాటాడిన తర్వాత మంచి మిత్రులైపోయేవారు. లెక్చలర్లు, ఉన్నతాధికారులు నాతో స్నేహంగా ఉండేవారు. పనిచేసే ఉద్యోగులలో చాలామంది మా బంధువులు కావడంతో, నాకు నా కుటుంబానికి దూరంగా ఉన్నానన్న అలోచన ఉండేది కాదు. సెలవుల్లో కుడా కాలేజిలోనే నా గుడారం.

# 2. బాల్య స్నేహితురాలి పరిచయం

అలా వైకుంఠపురములో! క్షమించాలి. అలా మా కాలేజిలో నా జీవితం సాఆఆగుతుండగా, ఓ రోజు, మా కాలేజి స్నేహితులు తప్ప, వేరెవరూ చేయని నా ఫోనుకి, ఓసారి తాను శిల్ప, నా జూనియర్ అంటూ ఒక మెసేజ్ వచ్చింది. ఉరుములు ఉరమలేదు, మెరుపులు మెరవలేదు, చల్లటి గాలి నా మొఖాన్ని తాకనూ లేదు అసలు ప్రత్యేకంగా ఏమీ జరగలేదు కానీ మెసేజ్ చేసింది మాత్రం శిల్ప అనే అమ్మాయి కాదని వాట్సాప్ లో తన పేరు పల్లవి అని పడగానే నాకు అర్థమయిపోయింది.మదిలో ఏదో సంకోచం, సంధిగ్ధం, మారు పేరు పెట్టుకుని, నాతో మాట్లాడాల్సిన అవసరం, నా చిన్ననాటి స్నేహితురాలు, నా బంధువు అయిన పల్లవికి ఏంటి అని. తానెవరో నాకు తెలియకుండా నన్నేమయినా అడగాలా లేక ఆటపట్టించాలా! మనకి తత్తర ఆగదు కదా! నోటి దూల కూడా కాస్త ఎక్కువేనండోయ్. ఏంటో చూద్దామని, నాకు తనెవరో తెలిసిపోయిందని చెప్పకుండా కాస్త నటించా. ఆ నటన, ఏంటి ఆ చిన్న స్కిట్టు, నా జీవితం మురికి కాల్వలో కలుపుతాదని, అమ్మతోడు ఆ రోజు మాత్రం తెలియలే.

మెస్సేజులకి మాటలొచ్చాయ్, మాటలకి రెక్కలు కూడా వచ్చాయండి.నాకు రెక్కలు పట్టుకుని ఎగిరే తీరిక లేకపోయె.మా దోస్తుల నవ్వుల ముచ్చట్ల ముంగిట గా పోరి మాటలు నా దిమాక్ కి ఎక్కలే.కానీ ఎంతయినా నా బంధువు, వరసకి మరదలు, చిన్ననాటి స్నేహం, కాబట్టి తనేం మాట్లాడినా వినేవాడిని.ఒక్కోసారి ఫోన్ పక్కన పెట్టి మధ్య మధ్యలో , ఆ! సరే! అలాగే! అని చెప్పేవాడిని.నా చిన్నతనంలో మేమిద్దరం ఆడుకునేటపుడు నా నుదుటిన పడిన గాయం , దానికి దగ్గరుండి మరీ కుట్లు వేయించిన ఆ పసి మనసుని నే మరువగలనా! ఆ చెలిమి ఇన్నాళ్లకి మళ్లీ నా దరి చేరుతుందంటే నాకు ఆనందమే కదా. నీకు ఎవరైనా ఉన్నరా? అని తను నన్నడిగిన ప్రశ్న, నాలో ఏదో తెలియని

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Kalam+Maruvanivvani+Gnapakalu**

* * *